Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 21] AMARAVATI, MONDAY, NOVEMBER 13, 2017.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 13th November, 2017.

### L. A. BILL No. 21 of 2017

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH FARMERS MANAGEMENT OF IRRIGATION SYSTEMS ACT, 1997.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows :-

Short title and Commencement.

**1.**(1) This Act may be called the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Act, 2017.

(2) It shall be deemed to have come into force with effect on and from the 15th June, 2017.

Amendment of section 2 Act 11 of 1997.

**2.** In the Andhra Pradesh Farmers Management of Irrigation Systems Act, 1997 (hereinafter referred to as the Principal Act), in section 2, in clauses (bb) and (uu), for the words "Irrigation and Command Area Development" the words "Water Resources" shall be substituted.

Amendment of section 3.

**3.** In section 3 of the principal Act, in sub-section (2) for the words "six in Minor Irrigation systems and twelve in Major and Medium Irrigation Systems." the words "a minimum of six and a miximum of twelve depending on the extent of Command area and administrative feasibility." shall be substituted.

Amendment of section 4.

**4.** In section 4 of the principal Act ,-

(i) in sub-section (1), for the words "elected directly" the word "selected" shall be subsituted.

(ii) sub-section (2), shall be omitted.

(iii) in sub-section (3), for the word "six", the word "five", shall be substituted and the proviso shall be omitted.

(iv) for sub-section (4), the following shall be substituted, namely,-

"(4) If any vacancy arises in a Territorial Constituency for any valid reason such vacancy shall be filled up as per sub-section (1) and the member shall hold office only so long as the member in whose place he is selected would have been entitled to hold office if the vacancy had not occurred.".

(v) for sub-section (5) and the proviso, the following shall be substituted, namely,-

"(5) The District Collector shall cause arrangements, for the selection of a Managing committee consisting of one member from each of the Territorial Constituencies of water users area by a simplified procedure of selecting the representative by consensus and where there is no consensus, it shall be by simplified procedure like show of hands, distribution slips in the manner prescribed :

Provided that where the selection of the member could not succeed in any of the constituency , the Water User Association member of that constituency identified by the District Collector or any of the officer notified by the District Collector shall exercise the powers and perform the functions of the Managing Committee Member of that Territorial Constituency.".

(vi) in sub-section (6), for the proviso, the following shall be substituted, namely,-

"Provided that where the election of the President or Vice President could not succeed, the Government may by notification, appoint any of the Managing Committee Member of the Water Users Association or any of the officer, to exercise the powers and perform the functions of the President or Vice President as the case may be.".

(vii) In sub-section (8), for the word "two", the word "five" shall be substituted.

(viii) in sub-section (9), for the words "to ordinary election", the word "processes" shall be substituted.

Amendment of section 6.

**5.** In section 6 of the principal Act,-

(i) in sub-section (2), for the proviso, the following shall be substituted, namely,-

"Provided that where the election of the President or Vice President could not succeed, the Government may, by notification, appoint any of the Managing Committee member of the Distributory Committee or any of the officer, to exercise the powers and perform the functions of the President or Vice President. as the case may be.".

(ii) sub-section (3), shall be omitted.

6. In section 8 of the Principal Act,- Amendment of section 8.

(i) in sub-section (2), for the proviso, the following shall be substituted, namely,-

"Provided that where the election of the Chairman or Vice Chairman could not succeed, the Government may, by notification, appoint any of the Managing Committee member of the Project Committee or any of the officer, to exercise the powers and perform the functions of the Chairman or Vice Chairman, as the case may be.".

(ii) sub-section (3), shall be omitted.

7. In section 12 of the principal Act, after the words "the capacity of entering into contracts", the words "with prior approval of "Commissioner, Command Area Development Authority" shall be inserted and in the proviso for the words "vested in it.", the words "entrusted to it by the Government for the Operation and maintenance." shall be substituted. Amendment of section 12.

8. In section 14 of the principal Act,- Amendment of section 14.

(i) in sub-section (1), for the explanation, the following shall be subsituted, namely,-

**"Explanation :** For the purpose of this section the expression 'village servant' means any person who holds any of the village offices of neeruganti, neeradi, vetti, kawalkar, toti, talayari, tandalagar, sathsindhi or any such village office by whatever designation it may be locally known.".

(ii) in sub-section (3), the words "a Chairman or Vice-Chairman or President or President or Vice-President or" shall be omitted and after the words "a member of" the words, "any of" shall be inserted and for the words "scrutiny of nominations for election, or on the date of nomination he" the word, "formation" shall be substituted.

(iii) in sub-section (5), for the word "election" the word "elections" shall be substituted.

9. In section 15 of the principal Act,- Amendment of section 15.

(i) in sub-section (2), for the words "expire at the time at which it would have expired, if he had been elected at the ordinary election" the words, "be co-terminanous with the meeting of General Body" shall be substituted.

(ii) in sub-section (3), in the proviso, for the words "in by elections.", the word, "up." shall be substituted.

10. In section 17 of the principal Act, in clause (n), for the words "conduct of elections to", the words "formation of" shall be substituted. Amendment of section 17.

11. In section 18 of the principal Act, in clause (o), for the words "conduct of elections to", the words, "formation of" shall be substituted. Amendment of section 18.

12. In section 21 of the principal Act, in sub-section (1), for the words "Irrigation and Command Area Development", the words "Water Resources" shall be substituted. Amendment of section 21.

Amendment of section 22.

**13.** In section 22 of the principal Act,-

(i) clause (iii), shall be omitted.

(ii) in clause (vi), after the words "other source.", the words "as permitted by the Government." shall be inserted.

Amendment of section 24.

**14.** In section 24 of the principal Act, at the end of section, the following shall be added, namely,-

"and such prosecution shall not be initiated except on a complaint made by an officer not below the rank of Executive Engineer having jurisdiction over the area.".

Amendment of section 25.

**15.** In section 25 of the principal Act, in sub-section (1) for the words "Farmers Organisation", the words "designated officer not below the rank of Deputy Executive Engineer" shall be substituted and for the words "one thousand", the words "ten thousand" shall be substituted.

Amendment of section 28.

**16.** In section 28 of the principal Act, in sub-section (1) in clause (b), for the word "Irrigation", the words "Water Resources" shall be substituted and clause (g) shall be omitted.

Omission of section 38.

**17.** Section 38 of the principal Act, shall be omitted.

Repeal of Ordinance 1 of 2017.

**18.** The Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Ordinance, 2017 is hereby repealted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Farmers Managemen t of Irrigation Systems Act, 1997 (Act No.11 of 1997) was enacted for participation of farmers in management and water regulation of the Irrigation Systems. Last elections to the Farmers Organisations were conducted in the year 2008. After the retirement of all the elected representatives and extensions given to the outgoing Office Bearers, transitional arrangements were made to manage these Organisations during February, 2013 by appointing Officers as per the provisions of the Act.

Government reviewed the implementation of the said Act in 2015 and felt that the desired results could not be achieved. Hence Government decided to strengthen these Farmers Organizations by suitably amending Section 34 of the Act for constituting the Managing Committee by consensus by conducting Gen eral Body meetings to discharge the functions of the Farmers Organizations for improving collection of water tax and effective implementation of Operation and Maintenance (O & M) works, etc., Accordingly, General Body Meetings were conducted and Managing Committees for Water Users Associations, Distributory Committees and Project Committee were constituted.

During September, 2015, a Public Interest Litigation No. 281 of 2015 was filed before the High Court of Judicature for the State of Telangana and State of Andhra Pradesh at Hyderabad seeking a direction to the Government to hold regular elections to the Farmers Organizations instead of continuing the Committees under Transitional arrangements. In G.O.Ms.No. 198, Water Resources Department, dated 06-11-2015 an Expert Committee was constituted for studying the implementaion of Farmers Organizations Acts belonging to the other States and suggest the ways for strengthening the Water Users Associations in the State and to recommend any changes required in the Act.

The Expert Committee visited the States of Maharastra, Gujart and Madhya Pradesh to study the performance of Water Users Associations and Water Tax collection procedures etc., and submitted its recommendations to the Government during July 2016. The Commissioner, Command Area Development Authority (CADA) agreed with the recommendations of the Expert Committee and submitted proposals to the Government.

The Expert Committee observed that in all the three States they toured, Elections to the Water Users Associations are not at all an issue and that the farmers themselves are practically identifying their leaders among themselves despite the fact that the provisions of the Acts of those States are similar to our Act. The Committee recommended switching over to the fixed tenure of 5 years to our Farmers Organizations and also simplifying the election process in order to make it very simple and inexpensive. The Committee also recommended regrouping the Water Users Associations particularly in Minor Irrigation Systems based on Clusters/Cascades/Chain of tanks on hydraulic basis in order to make them administratively and financially viable.

The High Court of Judicature for the State of Telangana and State of Andhra Pradesh at Hyderabad in their order dated: 01-11-2016 disposed off the Public Interest Litigation No.281 of 2015 with a direction "to hold and complete elections at the earliest, and in any event not later than six months from today".

Keeping in view, the recommendations of the Expert Committee and also the decision of the Government to strengthen the Farmer Organizations in the State, it is decided to suitably amend the Andhra Pradesh Farmers Management of Irrigation Systems Act 1997.

As the Legislature of the State is not then in session having been prorogued and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Ordinance, 2017 (A.P.Ordinance 1 of 2017) was promulgated by the Governor on the 14th June, 2017.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the decision.

**DEVINENI UMAMAHESWARA RAO**
MINISTER FOR WATER RESOURCES

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Bill, 2017, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitutions of India.

**DEVINENI UMAMAHESWARA RAO,**
MINISTER FOR WATER RESOURCES

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, నవంబరు 13వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 21వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య చట్టము, 1997ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనం చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2017, జూన్ 15వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1997లోని 11వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య చట్టము, 1997లోని 2వ పరిచ్ఛేదపు ఖండములు (బిబి) మరియు (యుయు) లలోని "నీటిపారుదల మరియు పారుదల ప్రాంత అభివృద్ధి" అను పదములకు బదులుగా "జల వనరులు" అను పదములను ఉంచవలెను.

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టము యొక్క 3వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (2)లో గల "ఆరు చిన్న తరహా నీటి పారుదల వ్యవస్థలు మరియు పన్నెండు పెద్ద తరహా మరియు మధ్య తరహా నీటిపారుదల వ్యవస్థలు" అను పదములకు బదులుగా "పారుదల ప్రాంత మరియు పరిపాలనా సౌలభ్యము మేరకు ఆధారపడి కనీసము ఆరు మరియు గరిష్టంగా పన్నెండు" అను పదములను ఉంచవలెను.

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క 4వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (1)లో గల "ప్రత్యక్షముగా ఎన్నుకొనబడిన" అను పదములకు బదులుగా "ఎంపిక చేయబడిన" అను పదములను ఉంచవలెను.

(ii) ఉపపరిచ్ఛేదము (2)ను వదిలివేయవలెను.

(iii) ఉపపరిచ్ఛేదము (3)లో, "ఆరు" అను పదమునకు బదులుగా "ఐదు" అను పదమును ఉంచవలెను మరియు వినాయింపును వదిలి వేయవలెను.

(iv) ఉపపరిచ్ఛేదము (4)నకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(4) ఏదైనా న్యాయ సమ్మతమైన కారణము వలన, ప్రాదేశిక నియోజక వర్గములో ఏదేని ఖాళీ ఏర్పడిన యెడల, అట్టి ఖాళీని ఉపపరిచ్ఛేదము (1) ననుసరించి భర్తీ చేయవలెను. మరియు అట్టి ఖాళీ ఏర్పడకుండిన యెడల ఆయన ఎవరి స్థానములో ఎంపికచేయబడి ఉండెడి వాడో ఆయన ఎంత కాలము పాటు పదవిని కలిగి ఉండెడివాడో అంతవరకు పదవిని కలిగి ఉండవలెను.

(v) ఉపపరిచ్ఛేదము (5) మరియు వినాయింపునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(5) అంగీకారముతో సరళీకృత ప్రక్రియ ద్వారా, ప్రతియొక ప్రాదేశిక నియోజక వర్గంలోని నీటి వాడకందారుల ప్రాంతం నుండి ఒక సభ్యుడు ఉండునట్లు యాజమాన్య కమిటీని ఎంపిక చేయుటకు మరియు అట్టి అంగీకారము లేనపుడు విహితపరచబడునట్టి రీతిలో పంపిణీ చీటీలతో చేతులెత్తి చూపుట వంటి సరళీకృత పద్ధతి ద్వారా ఒక యాజమాన్య కమిటీని ఎంపిక చేయుటకు జిల్లా కలెక్టరు ఏర్పాట్లు గావించవలెను:

అయితే, ఏదేని నియోజకవర్గములో, సభ్యుని ఎంపిక విజయవంతంగా జరుగని యెడల, జిల్లా కలెక్టరుచే గుర్తించబడినట్టి సదరు నియోజకవర్గపు నీటి వాడకందార్ల సంఘ సభ్యుడు లేదా ఆయనచే అధిసూచించబడినట్టి ఎవరేని అధికారి ఆ ప్రాదేశిక నియోజకవర్గము యొక్క యాజమాన్య కమిటీ సభ్యుని యొక్క అధికారములను వినియోగించవలెను మరియు ఆయన యొక్క కృత్యములను నిర్వర్తించవలెను.

(vi) ఉపపరిచ్ఛేదము (6)లోని వినాయింపునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"అయితే, అధ్యక్షుని లేదా ఉపాధ్యక్షుని ఎన్నిక విజయవంతముగా జరుగని యెడల, అధ్యక్షుని లేదా సందర్భానుసారము ఉపాధ్యక్షుని యొక్క అధికారములను వినియోగించుటకు మరియు కృత్యములను నిర్వర్తించుటకు ప్రభుత్వము అధిసూచన ద్వారా, నీటి వాడకందారుల సంఘము యొక్క ఏదేని యాజమాన్య కమిటీ యొక్క సభ్యుని లేదా ఎవరేని అధికారిని నియమించవచ్చును.

(vii) ఉపపరిచ్ఛేదము (8)లో గల "రెండు" అను పదమునకు బదులుగా "ఐదు" అను పదమును ఉంచవలెను.

(viii) ఉపపరిచ్ఛేదము (9)లోని "మామూలు ఎన్నికకు" అను పదములకు బదులుగా "ప్రక్రియలు" అను పదమును ఉంచవలెను.

6వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టము యొక్క 6వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (2)లోని వినాయింపునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచపలెను, అదేదనగా,-

అయితే అధ్యక్షుని లేదా ఉపాధ్యక్షుని ఎన్నిక విజయవంతంగా జరుగని యెడల, సదరు అధ్యక్షుని లేదా సందర్భానుసారము ఉపాధ్యక్షుని అధికారములను వినియోగించుటకు మరియు వారి కృత్యములను నిర్వర్తించుటకు, ప్రభుత్వము అధిసూచన ద్వారా పంపిణీ కమిటీ యొక్క ఏదేని యాజమాన్య కమిటీ యొక్క సభ్యున్ని లేదా ఎవరేని అధికారిని నియమించవచ్చును.

(ii) ఉపపరిచ్ఛేదము (3)ను వదిలి వేయవలెను.

6. ప్రధాన చట్టము యొక్క 8వ పరిచ్ఛేదములో,- 8వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉపపరిచ్ఛేదము (2)లోని వినాయింపునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"అయితే, ఛైర్మన్ లేదా వైస్-ఛైర్మన్ ఎన్నిక విజయవంతముగా జరుగని యెడల, సదరు ఛైర్మన్ లేదా సందర్భానుసారము వైస్ ఛైర్మన్ యొక్క అధికారములను వినియోగించుటకు మరియు వారి కృత్యములను నిర్వర్తించుటకు, ప్రభుత్వము అధిసూచన ద్వారా, ప్రాజెక్టు కమిటీ యొక్క ఏదేని యాజమాన్య కమిటీ యొక్క సభ్యున్ని లేదా ఎవరేని అధికారిని నియమించవచ్చును."

(ii) ఉపపరిచ్ఛేదము (3)ను వదిలివేయవలెను.

7. ప్రధాన చట్టము యొక్క 12వ పరిచ్ఛేదంలో గల "కాంట్రాక్టులు కుదుర్చుకొనుటకు సామర్థ్యము" అను పదముల తరువాత "పొరుదల ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ కమీషనరు యొక్క పూర్వామోదముతో కాంట్రాక్టులు కుదుర్చుకొనుటకు సామర్థ్యము" అను పదములను ఉంచవలెను, మరియు వినాయింపులో గల "నిహితమై ఉన్న" అను పదములకు బదులుగా "కార్యాచరణ మరియు నిర్వహణ కొరకు ప్రభుత్వముచే దానికి అప్పగించబడిన" అను పదములను ఉంచవలెను.". 12వ పరిచ్ఛేదమునకు సవరణ.

8. ప్రధాన చట్టము యొక్క 14వ పరిచ్ఛేదములో,- 14వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉపపరిచ్ఛేదము (1)లో గల విశదీకరణకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"**విశదీకరణ** : ఈ పరిచ్ఛేదపు ప్రయోజనము నిమిత్తము "గ్రామ సేవకుడు" అను పదబంధమునకు- నీరుగంటి, నీరడి, వెట్టి, కవల్‌కార్, తోటి, తలయారీ, తండలగార్, సత్‌సింధి లేదా స్థానికంగా ఏ పేరుతో పిలువబడినను గ్రామంలోని ఏదేని అట్టి పనిలో ఉన్న ఎవరేని వ్యక్తి అని అర్థము.".

(ii) ఉపపరిచ్ఛేదము (3)లోగల "ఛైర్మన్ లేదా వైస్-ఛైర్మన్, లేదా అధ్యక్షుడు లేదా ఉపాధ్యక్షుడు లేదా" అను పదములను వదిలి వేయవలెను మరియు "యొక్క ఒక సభ్యుడు" అను పదముల తరువాత "దాని యొక్క ఎవరేని" అను పదములను చొప్పించవలెను మరియు "ఆతని ఎన్నిక కొరకైన నామినేషన్ల పరిశీలన లేదా నామినేషను తేదీన" అను పదములకు బదులుగా "ఏర్పాటు" అను పదమును ఉంచవలెను.

(iii) ఉపపరిచ్ఛేదము (5)లోని "ఎన్నిక" అను పదమునకు బదులుగా "ఎంపిక" అను పదమును ఉంచవలెను.

15వ పరిచ్ఛేదమునకు సవరణ.

9. ప్రధాన చట్టము యొక్క 15వ పరిచ్ఛేదములో,-

(i) ఉపపరిచ్ఛేదము (2)లోని "ఆయన మామూలు ఎన్నికలో ఎన్నుకొనబడిన యెడల, ఆయన పదవీ కాలము ముగియునపుడు" అను పదములకు బదులుగా "సర్వ సభ్యమండలి సమావేశముతో పాటు ముగియవలెను" అను పదములను ఉంచవలెను.

(ii) ఉపపరిచ్ఛేదము (3)లోని వినాయింపులో గల "ఎన్నికల ద్వారా" అను పదములకు బదులుగా "భర్తీ చేయబడవలెను" అను పదములను ఉంచవలెను.

17వ పరిచ్ఛేదమునకు సవరణ.

10. ప్రధాన చట్టము యొక్క 17వ పరిచ్ఛేదములోని ఖండము (ఎన్)లోగల "ఎన్నికల నిర్వహణకు" అను పదములకు బదులుగా "దాని యొక్క ఏర్పాటు" అను పదములను ఉంచవలెను.

18వ పరిచ్ఛేదమునకు సవరణ.

11. ప్రధాన చట్టము యొక్క 18వ పరిచ్ఛేదములోని ఖండము (ఓ)లో గల "ఎన్నికల నిర్వహణకు" అను పదములకు బదులుగా "దాని యొక్క ఏర్పాటు" అను పదములను ఉంచవలెను.

21వ పరిచ్ఛేదమునకు సవరణ.

12. ప్రధాన చట్టము యొక్క 21వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో గల "నీటి పారుదల మరియు పారుదల ప్రాంత అభివృద్ధి" అను పదములకు బదులుగా "జల వనరులు" అను పదములను ఉంచవలెను.

22వ పరిచ్ఛేదమునకు సవరణ.

13. ప్రధాన చట్టము యొక్క 22వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (iii)ను వదిలి వేయవలెను.

(ii) ఖండము (vi)లో గల "ఇతర వనరు" అను పదముల తరువాత "ప్రభుత్వముచే అనుమతించబడినట్లుగా" అను పదములను చొప్పించవలెను.

14. ప్రధాన చట్టము యొక్క 24వ పరిచ్ఛేదములో, దాని చివరన ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,- 24వ పరిచ్ఛేదమునకు సవరణ.

"మరియు ఆ ప్రాంతముపై అధికారితాపరిధి కలిగిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హోదాకు తక్కువగాని అధికారిచే చేయబడిన ఫిర్యాదుపై తప్ప, అట్టి అభియోగము ప్రారంభించబడరాదు.".

15. ప్రధాన చట్టము యొక్క 25వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము(1)లో గల "రైతుల వ్యవస్థ" అను పదములకు బదులుగా "డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హోదాకు తక్కువకాని హోదా కల్పించబడినట్టి అధికారి" అను పదములను ఉంచవలెను. మరియు "ఒక వెయ్యి" అను పదములకు బదులుగా "పది వేలు" అను పదములను ఉంచవలెను. 25వ పరిచ్ఛేదమునకు సవరణ.

16. ప్రధాన చట్టము యొక్క 28వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో గల "నీటి పారుదల" అను పదమునకు బదులుగా "జల వనరులు" అను పదములను ఉంచవలెను, మరియు ఖండము (జి)ని వదలి వేయవలెను. 28వ పరిచ్ఛేదమునకు సవరణ.

17. ప్రధాన చట్టము యొక్క 38వ పరిచ్ఛేదమును వదిలి వేయవలెను. 38వ పరిచ్ఛేదమును వదిలి వేయుట.

18. ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) అధ్యాదేశము, 2017 ఇందు మూలంగా రద్దు చేయబడినది. 2017లోని 1వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు - కారణాలు

నీటిపారుదల వ్యవస్థల యొక్క నీటిని క్రమబద్ధం చేయుటకు మరియు వాటి యాజమాన్యంలో రైతులు పాలుపంచుకొనేందుకుగాను ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య చట్టము, 1997 (1997లోని 11వ చట్టము) ను చేయడం జరిగింది. రైతుల వ్యవస్థలకు చివరిసారిగా 2008 సంవత్సరంలో ఎన్నికలు జరిగినవి. ఎన్నుకొనబడిన ప్రతినిధులందరు పదవీ విరమణ చేసిన తరువాతను మరియు నిష్క్రమించే కార్యవర్గ సభ్యులకు లభించిన పదవీకాల పొడిగింపులు ముగిసిన మీదటను, చట్టము యొక్క నిబంధనలననుసరించి, అధికారులను నియమించడం ద్వారా 2013, ఫిబ్రవరి కాలంలో ఈ వ్యవస్థల యాజమాన్యమును నిర్వహించుటకు తాత్కాలిక ఏర్పాట్లు గావించడం జరిగింది.

ప్రభుత్వము, సదరు చట్టము అమలును 2015లో పునరీక్షించి, ఆశించిన ఫలితాలు సాధించడం జరుగలేదని అభిప్రాయపడింది. అందుచేత ప్రభుత్వము సదరు చట్టపు 34వ పరిచ్ఛేదమును తగు రీతిగా సవరించడం ద్వారా రైతుల వ్యవస్థలను బలోపేతం గావించడానికి నిర్ణయించింది. ఇందు నిమిత్తం, నీటి పన్ను వసూళ్లు మరియు నిర్వహణ, యాజమాన్య పనులు (ఓ&ఎమ్) మొదలైన వాటిని సమర్థవంతంగా అమలు జరిపేందుకు రైతుల వ్యవస్థల పనితీరును మెరుగుపరచేందుకు సర్వసభ్య సమావేశాలను నిర్వహించడం ద్వారా ఏకాభిప్రాయాన్ని సాధించేందుకుగాను యాజమాన్య కమిటీలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది. తదను సారంగా సర్వసభ్య సమావేశాలను నిర్వహించి, నీటి వాడకందారుల సంఘాలకు యాజమాన్య కమిటీలను, పంపిణీ కమిటీలను మరియు ప్రాజెక్టు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.

2015, సెప్టెంబరులో, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల కొరకు, హైదరాబాదులోని, ఉన్నత న్యాయస్థానం సమక్షమున 2015లోని నెం.281 గల ప్రజాహిత వ్యాజ్యము దాఖలు చేయడం జరిగింది. తాత్కాలిక ఏర్పాట్ల ద్వారా కమిటీలను కొనసాగించడానికి బదులుగా, రైతుల వ్యవస్థలకు సక్రమంగా ఎన్నికలు నిర్వహించడానికి వీలుగా ప్రభుత్వానికి ఆదేశమివ్వాలని అందులో కోరడం జరిగింది.

ఇతర రాష్ట్రాలలోని రైతుల వ్యవస్థలకు సంబంధించిన చట్టములను వారు అమలు చేయు తీరును అధ్యయనం చేయడానికిని, మన రాష్ట్రంలోని నీటి వాడకందారుల సంఘాలను బలోపేతం గావించడానికి మార్గాలను సూచించడానికి మరియు చట్టంలో చేయవలసిన ఏవేని మార్పులకు సంబంధించి సిఫారసు చేయడానికి 6-11-2015 తేదీగల జల వనరుల శాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.198 ద్వారా ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

నీటి వాడకందార్ల సంఘాల యొక్క పనితీరును, నీటి పన్ను వసూలు మొదలైన ప్రక్రియలను అధ్యయనం చేయడానికి సదరు నిపుణుల కమిటీ మహారాష్ట్ర, గుజరాత్ మరియు

మధ్యప్రదేశ్ రాష్ట్రాలను సందర్శించి, 2016, జూలైలో ప్రభుత్వానికి తన సిఫారసులు సమర్పించింది. పారుదల ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఏడీఏ) యొక్క కమీషనరు సదరు కమిటీ సిఫారసులను అంగీకరించి, ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

నిపుణుల కమిటీ సందర్శించిన మూడు రాష్ట్రాలన్నింటిలోని చట్టాలలో గల నిబంధనలన్నీ మన చట్టంలో ఉన్నవాటి మాదిరిగానే ఉన్నప్పటికినీ, నీటి వాడకందార్ల సంఘాలకు ఎన్నికలు జరుపడం అసలు సమస్యేకాదనీ, ఆయా రాష్ట్రాలలోని రైతులు తమలో నుండి తమ నాయకులను స్వయంగా గుర్తించుకోడం జరుగుతుందని గమనించింది. రైతుల వ్యవస్థల కాలావధిని ఐదు సంవత్సరాలకు పరిమితం చేయడమే కాకుండా ఎన్నిక ప్రక్రియను సరళతరంగాను, వ్యయరహితంగాను ఉండేటట్లు కమిటీ సిఫారసు చేసింది. నీటి వాడకందార్ల సంఘాలను పాలన మరియు ఆర్థికపరంగా సుస్థిరం గావించేందుకు క్షేత్రపరిసరాలు/జలపాతాలు/చెరువుల శ్రేణిని హైడ్రాలిక్ ఆధారంగా ముఖ్యంగా చిన్న తరహా నీటి పారుదల పద్ధతులలో, వాటిని పునరేకీకరణ గావించేందుకు కూడా నిపుణుల కమిటీ సిఫారసుచేసింది.

"అతి త్వరగా ఎన్నికలు నిర్వహించి, పూర్తిచేయవలసినదని, ఎట్టి పరిస్థితిలోను నేటి నుండి ఆరు మాసములకు మించని కాలావధికి సదరు ఎన్నికలను పరిమితం చేస్తూ," ఆదేశించడం ద్వారా, 2015లోని 281 నెంబరు ప్రజాహిత వ్యాజ్యాన్ని హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం 1-11-2016 తేదీగల తన ఉత్తరువులో పరిష్కరించింది.

నిపుణుల కమిటీ సిఫారసులు మరియు రాష్ట్రంలోని రైతుల వ్యవస్థలను బలోపేతంగావించే ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా దృష్టియందుంచుకొని, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య చట్టము, 1997ని తగురీతిగా సవరించేందుకు నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి అధివేశనావసానమై, అపుడు అధివేశనములో లేనందుననూ, పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలసిన అవసరమున్నదని భావించినందుననూ, ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) అధ్యాదేశము, 2017 (2017లోని 1వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) ను గవర్నరు, 2017 జూన్ 14వ తేదీన జారీ చేశారు.

ఈ బిల్లు, సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశ పెట్టబడి పై నిర్ణయమును అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

దేవినేని ఉమామహేశ్వర రావు
జలవనరుల శాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు, 2017ను, రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**దేవినేని ఉమమహేశ్వర రావు,**
జలవనరుల శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati